నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com

ఏసిబికి చిక్కిన ఏఈ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ నుంచి 50 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు మహబూబ్ నగర్ మున్సిపల్ ఏఈ పృధ్వి చిక్కారు.శనివారం ఏసీబీ అధికారులు పథకం ప్రకారం మున్సిపల్ ఏఈని పట్టుకున్నారు.ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ వివరాల ప్రకారం చేసిన పనులకు బిల్లుల కోసం మున్సిపల్ ఏఈని సంప్రదించగా బిల్లు పాసు కావాలంటే రూ.50 వేల రూపా యల లంచం అడిగినట్లు వారు తెలిపారు.ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించగా ప్రత్యక్షంగా వలవేసి ఆయనను పట్టుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు వారు తెలిపారు.

గ్యాస్ దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఎన్నికల సమయంలో లబ్ధిదారులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.లబ్ధిదారులు 500 రూపాయల గ్యాస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అధికారులు పరిశీలిస్తున్నారు. మండల పరిధిలోని సమాజపూర్ గ్రామంలో స్పెషలాధికారి బాబురావు. మండల అభివృద్ధి అధికారి కృష్ణా రావు. అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్ల సమక్షంలో దరఖాస్తుల దరఖాస్తు చేసుకున్నారు. రూ



గృహలక్ష్మి, పెన్షన్, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటి వద్దకు వెళ్లి దరఖాస్తులను పరిశీలిస్తున్నారు.

సంక్షేమానికి పెద్దపీట

- ఆరుగ్యారంటీల కు పెద్దపీట
- కాంగ్రెస్ ప్రభుత్వం తొలిబడ్జెట్‌పై అన్నివర్గాలు ఆశాభావం
- ఉమ్మడి జిల్లాకు కేటాయింపులపై చర్చ
- ఇండ్ల నిర్మాణంలో 12 నియోజకవర్గాలలో
- 42 వేల కుటుంబాలకు లబ్ది హామీలను అమలు చేయాలని డిమాండ్



తెలంగాణ శాసన సభలో కాంగ్రెస్ ప్రభత్వం ప్రవేశపెట్టిన తొలిబడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకు పెద్దపీట వేసింది. బడ్జెట్‌పై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావాసులు ఆసక్తిగా ఎదరుచూశారు. ఉమ్మడి జిల్లాలో ఏయే రంగానికి ఎన్నెన్ని కేటాయింపులు జరిగాయన్నది అధికారవర్గాలు లెక్కలు వేసుకుంటాయి. అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ అయినా బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలపై ప్రభుత్వం ఏమి చెపుతుందనే దానిపై తదేకంగా ఆలకించారు. ఈ బడ్జెట్‌లో పాలమూరు లాంటి జిల్లాకు ఊరట నిచ్చేదింగా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఆరుగ్యారంటీలకు పెద్ద పీట వేయడంతో పాటు బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారు. బడ్జెట్‌లో రూ. 275891 కోట్లలో వ్యయసాయానికి 1,746 కోట్లు కేటాయించారు. రెండు లక్షల రుణమాఫి, రెండుపడకల గదుల నిర్మాణం, రైతులకు ఆర్థికసాయం, జాబ్ క్యాలండర్ చేపడతామని హామీ ఇచ్చింది. ముఖ్యంగా సొంతింటి నిర్మాణం కోసం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల నిర్మాణం చేపడతామని అన్నారు ఈ లెక్కన 12 నియోజకవర్గాలలో 42 వేల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోంది. వీటి కోసం చిత్తశుద్ధితో నిధులు ఖర్చు చేస్తే... ఆవాసాలకు లేని వారికి ఊరట కల్గుతోంది. మొన్నటి వరకు ధరణి వల్ల అనేక మంది రైతులు ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు ప్రక్షాళన చేస్తే.. రైతులకు న్యాయం జరుగుతోంది. ఇక జాబ్ క్యాలంర్ రూపొందిస్తే.. నిరుద్యోగులకు భరోసా కల్గుతోంది. ఆరు గ్యారంటీల అమలుకోసం కేటాయించిన నిధులను ఖర్చు చేసి లబ్ధిదారులకు న్యాయం చేస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కౌలురైతులు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతన్నాయి.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

విద్యార్థుల పట్ల వివక్ష కొనసాగుతోంది



2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఓటాన్ అక్కౌంట్ బడ్జెట్‌లో 2,75, 891 కోట్ల కెటాయించారు. అందులో విద్యారంగానికి 21,389 కోట్లను మాత్రమే ఇచ్చారు. ఫీజు రియమంబర్స్ మెంటు, స్కాలర్‌షిప్పులను సకాలంలో అందజేస్తా మన్నారు. కాని మూడు నెలలయినా.. విద్యార్థులకు ఎటువంటి వెసలుబాటు కల్పించడం లేదు. పెండింగు బకాయిలు చెల్లించాలని కోరుతున్నాం. ఐటిఐ కళాశాలలను మరింత బలోపేతం చేస్తా మన్నారు. యూనివర్సిటీలకు నిధులు నామమాత్రమే ఇచ్చారు. ఇప్పటికైనా బడ్జెట్‌ను సమీక్ష చేసి ప్రాధాన్యత రంగాలకు నిధులు పెంచాలని కోరుతున్నాం.

భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, మహబూబ్‌నగర్

ఇది ప్రజారంజక బడ్జెట్



తెలంగాణ రాష్ట్ర తొలిబడ్జెట్ ప్రజారంజకమైనది. ముఖ్యంగా కాంగ్రెస్ ఇచ్చిన హమీలకు ఈ బడ్జెట్ అద్దం పడుతోంది. వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేయడం జరిగింది. ఆరుగ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ మును ముందు ఇంకా అనేక పథకాలు అమలు చేసి ప్రజాపాలన అని నిరూపించుకుంటాం. కెటాయించిన డబ్బుల ద్వారా పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం ఖర్చు చేసి సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాము. మాది ప్రజా పాలన అని నిరూపించుకుంటాం.

వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీడబ్ల్యూసీ మెంబర్ తెలంగాణ

ప్రజాపాలనకు ప్రతిబింబం తెలంగాణ బడ్జెట్

తెలంగాణ ఆర్థిక శాఖమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాపాలకు అద్దం పడుతోంది. అయితే కెటాయించిన నిధులను కాగితాలకే పరిమితం చేయకుండా ప్రధాన్యతా రంగాలకు ఖర్చు చేయాల్సి ఉంది. ఈ జిల్లా నుండి ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్‌రెడ్డి లేబర్ జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అభివృద్ధి చేయాలి. అయితే నిరూద్యోగ బృతిపై బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడం బాధాకరం. షాద్‌నగర్ నుంచి అలంపూర్ వరకు పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఒక 100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి.

సురేష్ , సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మహబూబ్‌నగర్

పొంతన లేకుండా తెలంగాణ బడ్జెట్



హామీల అమలుకు ఐదు లక్షల కోట్లు అవసరం ఉండగా కేవలం 53 వేల కోట్లు పెట్టారు. ఇవి ఏమూలకు సరిపోవు. వడ్డీ లేని రుణాలను రూ.3 లక్షలు అందజేస్తామని చెప్పారు. ఆ ఊసే లేదు.విద్యాశాఖకు ఆశించిన స్థాయిలో నిధులు కెటాయించలేదు. ఐదు లక్షల విద్యా బరోసా బడ్జెట్‌లో కనబడటం లేదు. బీసీలకు ప్రతి ఏటా 20 వేల కోట్లు ఇస్తామని ఈసారి 8 వేల కోట్లు కెటాయించడం విడ్డూరం.మైనార్టీలకు పెంచలేదు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం గురించి ప్రస్తావన లేదు. నిరుద్యోగ బృతి, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఎస్సీ, ఎస్టీలకు 12 లక్షల ఆర్థిక సహాయం, అంశాల పట్ల ఎటువంటి నిర్ణయం లేదు.

శాంతికుమార్, బీజేపీ రాష్ట్ర కోశాధికారి, తెలంగాణ

మహిళాక సంఘాలకు చేయూత ఇవ్వాలి

తెలంగాణ శాసన సభ సమావేశాలలో పెట్టిన బడ్జెట్ మహిళలను నిరాశా పరిచింది. ముఖ్యంగా ఓటాన్ అక్కౌంట్ అయినా సగమైన మహిళలకు బడ్జెట్ లేకపోవడం సరికాదు. మహిళా సంఘాలకు ఉన్న బకాయిలను వెంటనే విడదల చేయాలి. ఈ బడ్జెట్ కాకపోయినా.. వచ్చే బడ్జెట్‌లోనైనా పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టి మహిళలకు న్యాయం చేయాలి.

కందికొండ గీత, ఐద్వా జిల్లాకార్యదర్శి,నాగర్‌కర్నూల్ జిల్లా

నిధులు కేటాయించి ఖర్చు చేయాలి



తెలంగాణ బడ్జెట్‌లో కెటాయించిన నిధులు ఖర్చు చేస్తేనే ప్రయోజనం ఉంటుంది. నిధులు కెటాయించి ఖర్చు చేయడం గాలికి వదలేస్తున్నారు. గత పాలకులు దళిత బందుకోసం వేల కోట్లు కెటాయించి నయా పైసా ఖర్చు చేయలేదు. ఈ ప్రభుత్వమైనా నిధులను ఖర్చు చేయాలి. ముఖ్యంగా జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రూ. 8వేల కోట్లు సరిపోవు. మహిళల పట్ల వివక్ష చూపుతున్నారు. బడ్జెట్ పునసమీక్షించి సమతుల్యత పాటించాలని కోరుతున్నాం.

ఎండి జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామంలో ముష్టి పెంటయ్య(80) అనారోగ్యంతో మరణించారు. మృతికి టీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి, శ్రీరాములు, సురేందర్, శ్రీను, ఆంజనేయులు, సుధాకర్, అరుణ్ కుమార్ గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లుంబిని ' లో స్వయంపాలన దినోత్సవం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్థానిక లుంబిని హైస్కూల్ లో శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థి - అధ్యాపకులుగా 42 మంది లుంబిని చిరంజీవులు వివిధ హోదాలలో కలక్టర్‌గా, డీఈఓ, ఎంఈఓ గా , డైరెక్టర్‌గా, కరస్పాండెంట్ గా, ప్రిన్సిపల్ గా పరిపాలక మండలిలో తమ పాత్రను సమర్థవ ంతంగా పోషించి పాఠశాలలో జరిగిన విద్యాపరమైన పనుల్ని ఖచ్చితమైన పద్ధతిలో నిర్వహించారు. వివిధ సబ్జెక్టుల్లో అధ్యాపకులు పాత్రను పోషించిన విద్యార్థి - అధ్యాపకులు తరగతిని అత్యంత జాగరూకతతో నిర్వహించి,వివిధ పాఠ్యాంశాల్ని పూర్తి అవగాహన తో విద్యార్థులకు బోధించారు. చివరగా జరిగిన విద్యార్థి-అధ్యాపకులు సమావేశంలో తమ అనుభవాల్ని నేమరేసు కున్నారు. ఈ సమావేశంలో ' లుంబిని ' డైరెక్టర్ కే.లక్ష్మణ్ గౌడ్ , వైస్ ప్రిన్సిపల్ ,అధ్యాపక బృందం , లుంబిని చిరంజీవులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లీవ్వాలి



నవతెలంగాణ- జడ్చర్ల

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మీ, నాగలక్ష్మి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు జడ్చర్ల మున్సిపల్ పట్టణం డబుల్ బెడ్ రూమ్ ఏరియా (ఎర్రగుట్ట) లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మీ,నాగలక్ష్మి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి అద్దె ఇంట్లో ఉంటూ కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దరఖాస్తులను పెట్టిన ఫలితం లేకుండా పోయిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు మాట్లాడారు 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించగా దాదాపు 2000 మంది మహిళలు గతంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దరఖాస్తులు పెట్టించిన ఫలితం లేకుండా పోయిందన్నారు.అనంతరం తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి వినతి పత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం కార్యకర్తలు పి లక్ష్మి, లక్ష్మమ్మ ,శారద, ఊరటిలలిత, బి భాగ్యలత, మేకల పద్మ, గడ్డల ఉషమ్మ, ఎన్ అరుణ, చేపూరి లక్ష్మి పాల్గొన్నారు.

హరీష్ రావు వాఖ్యాలకు ఖండన

- కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గత ప్రభుత్వం చేసినటువంటి మోసం వల్లే ఈరోజు మేము కాంట్రాక్టు ఉద్యోగులుగా మిగిలిపోయాము ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు వేతనాలు అందలేదని తెలిపారు. వేతనాల కొరకు మేము ఎవరిని ఆశ్రయి ంచలేదు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో మాకు సక్రమంగానే వేతనాలు వస్తున్నాయన్నారు.కావాలనే హరీష్ రావు మా ప్రభుత్వానిపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలుగా పని చేసిన వారికి మాత్రమే రెగ్యులరైజ్ చేసిందన్నారు. 10 రోజుల్లో మిమ్మల్ని కుడా చేస్తామన్నారు. అతని చుట్టూ ఎలక్షన్ కోడ్ వచ్చేవరకు తిప్పించుకొని మళ్ళీ గెలిపిస్తే చేస్తామని, మోసపు మాటలు చెప్పి అన్ని రకాల క్వాలిఫికెషన్ ఉన్న కానీ మమ్మల్ని ఈరోజు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మిగిల్చిన ఘనత ఈ హరీష్ రావుదని మండపడ్డారు., ఆయనకు కాంట్రాక్టు ఉద్యో గుల జీతాలు బాగోగుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.హరీష్ రావు మాటలకు నిరసనగా శనివారం నల్ల బ్యాడ్జిలు పెట్టుకొని కళాశాల లకు అటెండ్ అయినామన్నారు. నాన్ రెగ్యులరైస్డ్ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ ల జేఏసీ చైర్మన్ ఎ రవి శంకర్,డి.మద్దిలేటి రెడ్డి, కె.శ్రీహరి కుమార్ తెలిపారు. ఈ నీరసనకు గెస్ట్ లెక్చరర్ ల సంఘము పూర్తి మద్దతు తెలిపారు.

నేడు ఎన్ఇన్వాల్యుబుల్ ఇన్వొకేషన్ సభ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ప్రసిద్ధ రచయిత, లిమ్కా, గిన్నిస్ వరల్డ్ రికార్డుల గ్రహీత, అనువాద రచయిత, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి రచించిన ఎన్ఇన్వాల్యుబుల్ ఇన్వొకేషన్ పుస్తకావిష్కరణ సభను నిర్వహిస్తున్నట్లు భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆవిష్కర్తగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, విశిష్ట అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, ఆత్మీయ అతిథిగా ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి లు విచ్చేస్తారని తెలిపారు. సభకు అధ్యక్షత ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్ వహిస్తారన్నారు. పుస్తక సమీక్షను ప్రముఖ ఆకాశవాణి రీడర్ డాక్టర్ సమ్మెట నాగమల్లేశ్వరరావు చేస్తారని ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు
- సీఐటీయూ నాయకులు



మిడ్జిల్‌లో..

నవతెలంగాణ - మిడ్జిల్

ఈనెల 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది సంవత్సరాలు పూర్తి అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మోసపూరిత వాగ్దానాలు చూస్తుందన్నారు. శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపో యన్నారు. 2023లో బీజేపీ ప్రభుత్వం బడా కార్పోరేటర్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేశారని పేర్కొన్నారు.బీజేపీ ప్రభుత్వ హాయంలో ధరలు కానీవిని ఎరుగని రీతిలో 30శాతం నుంచి 50శాతం పెరిగాయన్నారు. కార్మికులు, రైతులు కూలీలు సాధారణ ప్రజానికం అర్థం చేసుకొని ప్రతిఘటించాలన్నారు. 979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1996 భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పరిధిలోని అసంఘటిత రంగ కార్మి కులకు నెలకు 7500/- ఇవ్వాలన్నారు . హమాలీ లందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. సామాజిక న్యాయం కాపాడాలి, సార్వత్రిక న్యాయమైన విద్య వైద్యం ఉచితంగా అందించాలి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మైబు ,బాలస్వామి, జంగయ్య, యాదయ్య, చెన్నయ్య, యాదమ్మ , శిరీష, పద్మా తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బందును జయ ప్రదం చేయాలని వ్యవసాయా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ కోరారు. శనివారం మహబూబ్ నగర్ మండలం లోని. కోటకదిరా, మాన్యం కొండగేటు, అబ్లాయిపల్లి కోడూరు, అబ్లాయిపల్లి తాండ, గ్రామలలో లో ఫిబ్రవరి 16న కార్మిక కర్షక అసంఘటిత కార్మికుల గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం, కార్పొరేట్ శక్తులకు అను కూలంగా మార్చుటకు పునుకున్నదన్నారు. గ్రామీణ బందులో ప్రతి ఒక్కరు పాల్గినాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భగవంతు, మాన్యంకొండ, ఆటోస్టాండ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కార్మికులకు పిలిపించారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్ల జిల్లా సమావేశం జరిగింది. సీఐటీయూ నాయకులు కిల్లే గోపాల్ ,నల్లవెల్లి కురుమూర్తి, నాయకులు గోనెల రాములు, ఏఐటీయూసీ నాయకులు ఎం రామ్మోహన్, భాగ్యమ్మ, ఆనంద్, వీరేష్ కుమార్ వీరేష్ కుమార్ ,ఐఎన్‌టీయూసీ నాయకులు రాములు యాదవ్, టిఎన్టియుసి నాయకులు ధన్వాడ రాములు తదితరులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాల నిరసిస్తూ దేశవ్యాప్తంగా 16న జరిగే సమ్మెను బందును జయప్రదం చేయాలన్నారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలుపరచాలని. మోడీ హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో పెద్ద ఎత్తున కార్మికులను ప్రజలను రైతులను చైతన్య పరుస్తున్నట్లు వారు ఒక సంయుక్త పకటనలో తెలిపారు.అనంతరం సమ్మె పోస్టర్లు విడుదల చేశారు



మహబూబ్ నగర్‌లో..

బాలానగర్లో భారత్ గ్యాస్ కొరత ?

- గ్యాస్ దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్న వైనం
- రెండు నెలల నుంచి వినియోగదారులు ఇక్కట్లు...
- ఎప్పుడు వస్తుందో అప్పుడు అయిపోతుందో ఎవరికీ తెలియదు.



నవతెలంగాణ -బాలానగర్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గృహలకు 500 రూపాయలకే గ్యాస్ సరపర చేస్తామని హామీ ఇచ్చారు.రెండు నెలల నుండి గ్యాస్ సక్రమంగా రాకపోవడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. బాలానగర్ మండల కేంద్రంలోని భారత్ ,ఇండియన్స్ గ్యాస్ డీలర్ వద్ద గ్యాస్ కొరత కావడంతో వినియోగదారులు బుక్ చేసినప్పటికీ గ్యాస్ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్యాస్ డీలర్ రేటు తగ్గుతుందన్నారు. ఎక్కువగా తీసుకొని సబ్డీలర్లకు సరఫరా చేయకపోవడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర ఒక్క వెయ్యి 50 రూపాయలు నడుస్తోందన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికి 500కే గ్యాస్ సరఫరా చేయాలని గ్రామాలల్లో సర్వే జరుగుతుందన్నారు.500 గ్యాస్ ఎప్పుడు వస్తుందోనని వినియోగదారులు ఎదురుచూస్తున్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి భారత్. ఇండియన్. హెచ్‌పీ వాళ్ల సంస్థలకు చెందిన గ్యాస్ సరాఫరా అవుతుందన్నారు.గిరిజన తండాలలో ఇప్పటికీ వంటచేరుకు మాత్రమే వాడుతున్నారు.తండాలలో గ్యాస్ అందకపోవడంతో గిరిజన వాసులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

నవ తెలంగాణ - మహమ్మదాబాద్



గుండెపోటుతో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన మహ మ్మదాబాద్ మండల పరిధిలో గాదిరాల్ గ్రామంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే గాది ర్యాల్ గ్రామానికి చెందిన సందోల్ల అంజిలయ్య నంచర్ల గ్రామంలో ఎస్‌జీటి టీచర్ పనిచేసే వారు. ఈమధ్యనే డిప్యూటేషన్ పైషేక్‌పల్లి గ్రామంలో విధులు నిర్వహి స్తున్నారు. శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు వచ్చింది. అది గమనించిన తోటి ఉపాధ్యాయులు అతన్ని మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు.మృతుడికి భార్య ఇద్దరు కుమారులున్నారు. ఉపాధ్యాయుడు మరణంతో గాదిర్యాల్ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

ఆర్టీసీ బస్టాండ్‌ లో సీసీ రోడ్డు నిర్మాణానికి కొలతలు

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం అధికారులు కొలతలు చేసినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మున్సిపాలిటీలో పర్యటించిన సందర్భంగా బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు వేస్తామని చెప్పారు. అందులో భాగంగా పెబ్బేరు బస్టాండ్ లో సీసీ బెడ్ నిర్మాణం చేయుటకు పంచాయతీరాజ్ ఏ ఈ రమేష్ నాయుడు మెజర్మెంట్ తీసుకొని ఉన్నత అధికారులకు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గంధం రాజశేఖర్, దూపం సర్వేశ్, విజయ వర్ధన్ రెడ్డి, వెంకటేష్ సాగర్, బురమోని రాములు యాదవ్, రాముడు, శివ, తదితరులు పాల్గొన్నారు.

30 పడకల ఆస్పత్రికి మంత్రి సానుకూల స్పందన : ఎమ్మెల్యే

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటీలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాష్ట్ర సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణంలో గల ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలని కోరారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పెబ్బేరు పట్టణంలోని ఆసుపత్రికి అత్యవసర సేవల అవసరం ఎక్కువగా ఉంటుందని దాంతో పాటు పెబ్బేరు పట్టణంలోని 25 వేల జనాభా, పెబ్బేరు మండలంలోని 25 నుంచి 30 వేల జనాభాకు ఈ ఆరోగ్య కేంద్రం నుంచే వైద్య సేవలు అందించాల్సి ఉంటుందని పెరుగుతున్న జనాభా జాతీయ రహదారిని దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థనను సానుకూలంగా స్వీకరించిన మంత్రి వీలైనంత త్వరగా ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- వ్యకాస నాయకులు వెంకట్ రాములు,ప్రసాద్
- భారీ వాహన ర్యాలీ

నవతెలంగాణ - మదనాపురం



ఈ నెల 16వ తేదిన జరిగే దేశ వ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా నాయకులు వెంకట్రాములు, ప్రసాద్ అన్నారు. మదనాపురం మండలం దుప్పల్లిలో బిజెపి వైఫల్యాలపై కర పత్రాలను పంచుతూ మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంధు, కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధారం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతుందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతుల పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. పేద మధ్యతరగతి రైతులు అందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్ళు పైబడిన అందరికీ పింఛన్లు ఇవ్వాలన్నారు. నాలుగు లేబర్ కోడింగ్ రద్దు చేసి విద్యుత్తు సవరణ బిల్లు 2022 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి, పని రోజులు రెండు వందలకు పెంచుతు, రోజుకు 800 రూపాయల కనీస వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు :అమరచింత మండల కేంద్రంలో శనివారం రోజు ఉదయం 11 గంటలకు కామ్రేడ్ భగత్ సింగ్ విగ్రహం నుండి కార్మిక కర్షక వ్యవసాయ కూలీలు భారీ వాహన ర్యాలీని పురవీధుల గుండా మోడీ విధానాలను నిరసిస్తూ 16న జరిగే దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని అమరచింత మండల కేంద్రంలోని ప్రజానీకానికి విజ్ఞప్తి చేయడం జరిగింది ఇతి సందర్భంగా వాహనరాలిని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు %ల%. జల్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి ప్రారంభించడం జరిగింది.ఇ వాహన ర్యాలీ అనంతరం అమరచింత బస్టాండ్ కుడలిలో జరిగిన సమావేశంలో ఈ వివిధ సంఘాలు సీఐటీయు సహాయకార్యదర్శి ఆర్.ఎన్.రమేష్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎ. రవీందర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి.వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాజన్నలిలు మాట్లాడుతూ. నరేంద్ర మోడీ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెని గ్రామీణ బందుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని. కనీస మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించ చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం ఐకెపి, వివో ఎల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా వారు నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు ఎ. బుచ్చన్న,పి. వెంకటేష్,డి.నర్సింహ,ఎస్.వి.రాజు, కె.వెంకటేష్, బి.రమేష్, డి.ఎల్ నాయక్, ప్రకాష్, వెంకీ, శేఖర్,టి.వి.గోపి, ఆటో వెంకటేష్, ఐఎఫ్‌టియు జిల్లా సి. రాజు, కామ్రేడ్ లక్ష్మి, ఏఐటియుసి నాయకులు శ్యామ్ సుందర్, ఎర్రన్న, నిసార్, తెలంగాణ రైతు సంఘము నాయకులు అరుణ్ కుమార్, అంజి, తిరుమల, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి కోసం గ్రామస్తుల నిరసన



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని సిందిమల్ల గ్రామంలో శనివారం గ్రామస్తులు మంచినీటి సరఫరా రావడం లేదని గ్రామ ప్రధాన కూడలిలో గ్రామ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టు మా గ్రామంలో ఉన్న మంచినీటికి కటకట లాడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పుడే కాదు ఐదు సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుందని, కొన్ని రోజులు నీరు రావడం కొన్ని రోజులు బంద్ కావడం వంటి కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. సందిమల్ల గ్రామానికి ఇదివరకు సత్యసాయి మంచినీటి పథకం ద్వారా ఐదు సంవత్సరాల క్రిందట ఎల్ అండ్ టి కంపెనీ వారు ఏ ఒక్కరోజు మాకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరా చేసేవారు ,కాని మిషన్ భగీరథ వచ్చినప్పటినుండి మోటార్లను పక్కకు పెట్టి ఒక మోటార్ తో నడపడం వల్ల ,కరెంటు కంట్రోల్ లేని పద్ధతి ద్వారా మోటర్ ను విరామం లేకుండా నడపడం వల్ల మోటార్ కాలిపోవడంతో దాదాపు 20 గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,ఇందులోనే ఈ ,డీతలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారి పేర్కొన్నారు. ఒక్క మోటార్ రిపేరు మీద 10 నుండి 15 రోజులు మోటార్లు తొలగిస్తున్నారని , నీటి సరఫరా ఆగుతున్నదని కావున ఇట్టి విషయంపై ఇదివరకు ఎన్నిసార్లు అడిగినా రెండు మోటార్లు పెట్టి నీటి సరఫరా చేయమని అడిగిన సంబంధిత అధికారులునిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, కావున సత్వరమే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు.. కురుమన్న, జి కురుమన్న, రవి, తిరుమలేష్, సాయి ,చంద్రయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

జలాలను కేఆర్ఎంబికి ఇవ్వడం సరికాదు

- 13 న చలో నల్లగొండను విజయవంతం చేయండి
- జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ - మదనాపురం

కృష్ణ ప్రాజెక్టుల జలాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబికి అప్పగించడం సరికాదని జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు.మదనాపురం మండలంలోని గ్రంథాలయ ఆవరణలో శనివారం నాడు చలో నల్లగొండ గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు.నాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి కృష్ణ జలాల విషయంలో అంద్రా,తెలంగాణ రాష్ట్రాల్లో తెల్చుకుంటామనిసి,కేంద్రం తలదూర్చవద్దని కరాఖండిగా మాట్లాడి పోరాడారని గుర్తు చేశారు.గత పదేళ్లుగా సాగునీరు, త్రాగునీరుతో పాటు విద్యుత్తును అందించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాటు పడాలని,హామీలను అమలు చేసి అండగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు.జలాలను కేంద్రానికి అప్పగిస్తే రాబోయే రోజుల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వెల్లడించారు. ఈ నెల 13వ తేదిన కృష్ణ జలాల పరిరక్షణకై నల్లగొండలో చేపట్టే భారీరంగ సభకు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రవణ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ,పార్టీ మండల అధ్యక్షులు బిట్టి యాదగిరి,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నేడు గురుకుల అర్హత ప్రవేశ పరీక్ష

- జిల్లా కన్వీనర్ జిఎస్ రవీందర్

నవతెలంగాణ - మదనాపురం



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 సంవత్సరం ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు ఆదివారం రోజున అర్హత ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు మదనా పురం సాంఘిక సంక్షేమ గురు కుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్, వనపర్తి జిల్లా గురుకులాల కన్వీనర్ గంధీరం రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం నాడు నవతెలంగాణతో మాట్లాడారు.ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష ఉంటుందని వెల్లడించారు.దరఖాస్తు చేసుకున్న వారు ఆన్లైన్ లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు గంట లోపే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు.హాల్ టికెట్లలో సూచించిన నియమాలను పాటించాలని సూచించారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

నవ తెలంగాణ వీపనగండ్ల

పరిశుభ్ర వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు పర్యావరణం పై, ఉపన్యాస, చిత్రలేఖ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఎంపీవో కథలప్ప, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ,కార్యదర్శి నరేష్, మెమెంటో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అత్తెసరు నిధులతో వ్యవసాయ రంగం ఆగం

- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి అత్తెసరు నిధులు కేటాయించి ఆ రంగాన్ని ఆగం చేయొద్దని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. వ్యవసాయ బడ్జెట్ లో రూ.7085 వేల కోట్లు కోత పెట్టారని పేర్కొన్నారు. గత బడ్జెట్ లో రూ.26,831 కోట్లు కేటాయించారని, ఈ బడ్జెట్ లో కేవలం రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. రైతులు, కౌలురైతులకు ఎకరా రూ. 15,000 పంట పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 సాయం, వరి పంటకు ప్రతి క్వింటాల్ కు రూ. 500 బోనస్ అన్నింటికీ మంగళం పాడినట్లేనా అని ప్రశ్నించారు. అన్న వస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు ఊడిపోయినట్లు తెలంగాణ రైతాంగం పరిస్థితి అయిందని ఘాటుగా విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన లెక్కల ప్రకారం చూసినా రైతుబంధుకు రూ.15 వేల కోట్లు, రైతుభీమాకు రూ.1500 కోట్లు కావాలన్నారు. కాంగ్రెస్ రైతుభరోసా లెక్కన ఎకరాకు రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఎలా సాధ్యమవుతుందన్నారు. బడ్జెట్ లో రుణమాఫీ ఊసేలేదన్నారు. కాంగ్రెస్ నేతలు అధికారం కోసం అన్ని వర్గాలను రెచ్చగొట్టి అరచేతిలో స్వర్గం చూపించారన్నారు. అధికారం దక్కాక ఎదారిలో ఎండమావిని చూయిస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, 24 గంటల కరంటు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టతని వ్వాలన్నారు. అధికారం ఇస్తే డిసెంబరు 9న ఏకకాలంలో ఒక్క సంతకంతో రుణమాఫీ అన్నారని గుర్తు చేశారు. యాసంగి సీజన్ సగానికి వచ్చినా కనీసం సగం మంది రైతులకు రైతుబంధు నిధులు ఖాతాల్లో జమ చేయలేదన్నారు. ప్రతి సీజన్ కు ఠంచనుగా వచ్చే రైతుబంధు డబ్బుల కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. తొమ్మిదిన్నరేళ్లు ఎంతో కష్టపడి ప్రణాళికాబద్ధంగా పనిచేసి వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపామన్నారు. ఆకలికేకల తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా నిలిపామన్నారు. కాంగ్రెస్ పాలన ఆత్మస్తుతి పరనింద అన్నట్లు కొనసాగుతున్నదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలలలోనే నీలినీడలు కమ్ముకున్నాయన్నారు. కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసంతో నిలబడ్డ రైతాంగంలో అప్పుడే అసంతృప్తి మొదలయిందన్నారు. కాంగ్రెస్ మోసాన్ని రాజకీయంగా ఎండగట్టి రైతాంగాన్ని చైతన్యవంతం చేస్తామన్నారు. నిధులు పెంచి రైతులందరికీ రైతుబంధు రైతు బీమా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈవీఎంల పరిశీలన

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ- వనపర్తి

వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి, 5 నుండి ప్రారంభమైన ఇవియం ల మొదటి స్థాయి పరిశీలన విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం వనపర్తి ఆర్డీఓ కార్యాలయ భవనంలో ఈ వి.యం మొదటి స్థాయి పరిశీలన పూర్తి కాగా అనంతరం పక్కనే ఉన్న ఇవియం గోదాం లో ఈవియం లను భద్రపరచడం ఆదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ప్రజాప్రతినిధుల హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇవియం ల ఫస్ట్ లెవల్ చెకింగ్ విజయవంతంగా పూర్తి అయ్యిందని తెలిపారు. ఫిబ్రవరి 5న తేదీ నుండి 6 రోజుల పాటు ఈ.సి. ఐ.ఎల్ సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో మొదటి స్థాయి పరిశీలన చేయటం జరిగిందన్నారు. ఎఫ్.ఎల్.సి పూర్తి అయ్యాక అన్ని ఈవియం లు గోదాములో భద్రపరచి అందులో నుండి 15 ఈవియం లు సిబ్బంది శిక్షణ, ప్రజలకు అవగాహన కల్పించేందుకు తీసుకోవడం జరిగిందన్నారు. శిక్షణ కొరకు తీసుకున్న ఈ వి.యం లు కలెక్టరేట్ లోని ఈ.వి.యం గోదాం లో భద్రపరచడం జరిగింది. ఆదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బి.ఆర్.ఎస్ నుండి డి. ప్రవీణ్, కాంగ్రెస్ నుండి వెంకటి, టి.డి.పి నుండి కె. శేఖర్, సిపిఎం నుండి రమేష్, బీఆర్ఎస్ ఎండి జమీల్ పాల్గొన్నారు.

ఎంఎస్ స్వామినాథన్, పీవీ నరసింహారావులకు భారతరత్న హర్షణీయం

- మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు లకు భారతరత్న అవార్డుల ప్రకటించడం పట్ల మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని పీవీ నరసింహారావులకు భారతరత్న హర్షణీయమని పేర్కొన్నారు. ఆయన బ్రతికుండగానే (మరణం 2023 సెప్టెంబరు 28 (వయసు 98) వచ్చి) ఈ అవార్డు అందించాల్సిందని అభిప్రాయపడ్డారు. అప్పుడు ఆయనతో పాటు వ్యవసాయరంగ నిపుణులు, అభిమానులు అందరూ సంతోషించేవారన్నారు. ఇప్పటికైనా ఇచ్చినందుకు సంతోషమని ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచ ఆహార అవార్డ్ (వరల్డ్ ఫుడ్ ప్రైజ్) పొందిన తొలి భారతీయుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అన్నారు. ఆనాడే డాక్టర్ నార్మన్ బోర్లాగ్ (సుప్రసిద్ధ అంతర్జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్త) తో కలిసి స్వామినాథన్ చేసిన పరిశోధనల మూలంగానే దక్షిణ అమెరికా దేశాలలో, ఆసియాలో, ఆఫ్రికాలో కొన్ని పంటలను అధిక ఉత్పత్తులతో ప్రధానంగా వరి, గోధుమ కోటాను కోట్ల మంది పండించి ప్రపంచ ఆహార అవసరాలు తీరుస్తుందంటూ వారి పరిశోధనల ఫలితమేనని తెలిపారు. తెలంగాణ వ్యవసాయం గురించి వారిని స్వయంగా కలిసి మాట్లాడడం గొప్ప అనుభవం, అనుభూతి అన్నారు. తెలంగాణ వ్యవసాయాన్ని వారు కీర్తించడం మా జీవితానికి ధన్యం అనిపించిందని పేర్కొన్నారు. అలాంటి శాస్త్రవేత్తను ప్రపంచం మళ్లీ చూస్తుందని భావించలేమని, వారికి భారతరత్న ఇవ్వాలని గతంలోనే డిమాండ్ చేశామన్నారు.

అందరి యోగక్షేమాలే నాకు ముఖ్యం

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి



పార్టీ పనుల్లో ఎంత బిజీగా ఉన్నా.. ఆత్మపరమైనా.. నియోజకవర్గ ప్రజలందరికీ యోగక్షేమాలే తనకు ముఖ్యమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం షెడ్యూలు ప్రకారం ఇంటి దగ్గర నాయకులు కార్యకర్తలను కలుసుకోవాలని అనుకున్నా.. పార్టీ ఆఫీసుగా పిలుపుతో హాస్పిటల్ బయలుదేరిన నిరంజన్ రెడ్డికి ఎదురైన తమ కష్టాలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కష్టాలు విన్నవించుకోవాలని ప్రజలకు కార్యకర్తలకు ఎంతో ఓపికతోనోద్దు ప్రతి సమాధానం చెప్పి ముందుకు కదిలారు. స్థానిక నాయకులకు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. తెల్లవారే వరకు అందరికీ అందుబాటులో ఉంటానని మాజీ మంత్రి హామీ ఇచ్చారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్య బోధించి, హెచ్ఎం గా కార్తిక్, ఎంఈఓ గా రాధ వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



పలు షాపుల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ దాడులు

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పట్టణంలో వివిధ షాపుల్లో వనపర్తి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ ఆకస్మిక దాడులు చేశారు. కలుషిత ఆహారం, తేదితర వస్తువులను విక్రయిస్తుండడం వల్ల ప్రజలు రోగాల బారిన పడి ఇబ్బందులు పాలవుతున్నారనే సమాచారంతో దాడులు చేసినట్లు అధికారి తెలిపారు. పట్టణంలోని ధనలక్ష్మి సూపర్ మార్కెట్, రామాంజనేయ కిరాణం, ఆర్. ఎస్ బేకరీ, ఎల్. జి బెంగుళూరు బేకరి, బెంగుళూరు అయ్యంగార్ బేకరీలలో ఆమె తనిఖీలు చేశారు. ఆయా షాపుల్లో కనిపించిన అనుమానిత 7 రకాల వస్తువులను సేకరించి వాటిని టెస్టింగ్కు ల్యాబ్ కు పంపించినట్లు ఆమె చెప్పారు. ఎవరైనా కాలం చెల్లిన వస్తువులు విక్రయిస్తే సమాచారం ఇవ్వాలని, అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆమె వెంట సిబ్బంది వాజిద్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ఫోటోలపై చెప్పుల దండ,పేడ

- సోషల్ మీడియాలో చక్కర్లు ...
- విఘాతం కలుగుతుందని కాంగ్రెస్ ఆందోళన
- వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సిఐకి వినతిపత్రం ఇచ్చిన నాయకులు ...





నవతెలంగాణ - మదనాపూర్

లౌకిక దేశంలో మానవత్వం మంట గలుస్తుందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చెప్పుల దండ వేసిన ఫోటో మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ మన ఊరు-మన వార్తలు అనే సోషల్ మీడియా గ్రూపులో వైరల్ అయినట్లు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకుంట శేఖర్ తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ కు వినతిపత్రం ఇచ్చారు.దుప్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ శివశంకర్ చెప్పుల దండ పోస్టును గ్రూప్ లోకి వేశాడని,బాధ్యత గల ఆయనే అలా చేయడం అందరికి విఘాతం కలిగించిందని వాపోయారు. ఆదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గరలో ఉన్న వెంకటయ్య డబ్బ సమీపంలో ఉన్న కాంగ్రెస్ బ్యానర్లో రేవంత్ రెడ్డి ఫోటో పైన గ్రామ యువకుడు పేడ చల్లడం జరిగిందన్నారు.అలా చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులంతా మండిపడుతున్నారని, శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని అధికారులకు ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. సోషల్ మీడియాలో పోస్టు చేసిన మాజీ సర్పంచ్ పైన,అదేవిధంగా పేడ చల్లిన యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.లేని పక్షంలో ఆందోళన చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.



లక్ష్మి చెన్నకేశవ స్వామి అభివృద్ధి పనులు ప్రారంభం

అచ్చంపేట : పదర మండలంలోని రాయ లగండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలు మార్చిలో జరగనున్నాయి. ఎమ్మెల్యే వంశీకృష్ణ తన నిధుల నుంచి రూ.63లక్షలు కేటాయించి పలు అభివృద్ధి పనులను శనివారం సీబీఎం ట్రస్ట్ చైర్మన్, అమ్రాబాద్ జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ పనులను ప్రారంభించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని ఆల య కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమం లో దేవాలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు, ప్రజా ప్రతిని ధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ



అచ్చంపేట : అమ్రాబాద్ మండలం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తన నిధుల నుండి అమ్రాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మా ణానికి 2కోట్ల నిధులు కేటాయించారు. కుమ్మరోనిపల్లిలో సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ భూమిపూజ చేశారు. ప్రజలకు ఉపయోగ పడే చోట సీసీ రోడ్లు నిర్మాణాలు గుర్తించాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సజావుగా నవోదయ ప్రవేశ పరీక్ష

బిజినేపల్లి : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో 9, 11వ తరగతుల్లో ప్రవేశానికి గాను ఎంపిక పరీక్ష శనివారం సజావుగా నిర్వహించారు. 9వ తరగతి 6సెంటర్లు 1704మందికి గాను 1240మంది హాజరు కాగా 464మంది గైర్హాజరయ్యారు. 72.76శాతం 11వ తరగతి 7సెంటర్లు 2041మందికి గాను 1663మంది హాజరవగా, 378మంది గైర్హాజయ్యారు. 81.47శాతం నాగర్ కర్నూల్ పట్టణంలో 10 సెంటర్లు, బిజినపల్లిలో 2, వట్టెం నవోదయ విద్యాలయంలో ఒక్క సెంటర్ ఏర్పాటు చేయగా, ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి.జానకి రాములు, పరీక్ష ఇన్చార్జి వి.బాస్కరాచారిలు వివిధ కేంద్రాలలో పరిశీలకులుగా వుండగా, జిల్లా విద్యా శాఖాధికారులు, రెవెన్యూ అధికారులు సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లుగా పర్యవేక్షించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో అన్ని కేంద్రాలలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయగా, పోలీస్ శాఖ ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో అవాంఛనీయ సంఘటనలు ఏమి జరుగలేదని తెలిపారు.

'ఇచ్చిన హామీ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం'



ఊరుకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒకటైన రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఇచ్చిన హామీ నెరవేర్చిన గొప్ప ప్రభుత్వమని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించే పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వ్యవస్థాపకురాలు సోనియా గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే లబ్ధిదారులకు సంబంధించిన వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయించారు. వివరాలు నమోదు చేయబడిన లబ్ధిదారులకు ఇకనుండి రూ.500లకే గ్యాస్ సిలిండర్ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోతిలాల్, కాంగ్రెస్ మండల నాయకులు శివకుమార్, గణేష్, ఆదినారాయణ, అంగన్వాడీ టీచర్ అరుణమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమోద్‌కుమార్, పద్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.

గ్యాస్ ఆన్‌లైన్ కేంద్రాల పరిశీలన



బల్మూరు : ప్రజా పాలనలో వచ్చిన సిలిండర్ గ్యాస్ దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న కేంద్రాలను ఎంపీడీవో దేవన్న పరిశీలించారు. ఇంతకుముందే దరఖాస్తులను ఆన్‌లైన్ చేశామని, మరికొన్ని దరఖాస్తులు అసంపూర్తిగా ఉండ డంతో పూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో పంపించామని తెలిపారు. మండలంలోని రామరాజుపల్లి, బల్మూరు, అనంతవరం, వీరం రామాజిపల్లిలో గ్రామ పంచయతీలలో ఆన్‌లైన్ పని విధానం పరిశీలించినట్లు తెలిపారు. అర్హులైన వారు సకాలంలో వచ్చి తమ దరఖాస్తులను ఆన్‌లైన్ చేయించుకోవాలని సూచించారు. 200యూనిట్ల ఉచిత విద్యుత్తుకు సంబంధించి కూడా సంబంధిత శాఖల అధికారులు గ్రామాలలో తిరుగుతున్నారని వారికి పూర్తి వివరాలు అందించి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడం అనిల్ రెడ్డి లక్ష్యం..



ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఆదుకోవడమే జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని ఇప్పపహాడ్, రాంరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన కాసోజు ప్రమీలమ్మ, బండెల యశోదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్‌రెడ్డి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి, తక్షణ సహాయం కింద రూ.5వేలు చొప్పున ఇరు బాధిత కుటుంబాల సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బ మల్లేష్, ఇప్పపహాడ్ గ్రామ అధ్యక్షులు బాలరాజు గౌడ్, యువజన గ్రామ అధ్యక్షులు జెట్టి హరికృష్ణ, నాయకులు యెన్నం విష్ణువర్ధన్ రెడ్డి, కొమ్మగోని రాఘవేందర్ గౌడ్, దుబ్బ రాజు, దుబ్బ శ్రీశైలం, నెల్లికుదురు మల్లేష్, దువ్వాసి రామస్వామి, కానుగుల శ్రీధర్, గోపాల్, కాంగ్రెస్ జడ్చర్ల అసెంబ్లీ సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల సెక్రెటరీ ఓర్సు ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్, సోషల్ మీడియా గ్రామ కన్వీనర్ రాము, ఆంజనేయులు, రవి నాయక్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు అభినందనలు

కందనూలు : మారుమూల పల్లె యాదవ రైతుబిడ్డ కుటుంబంలో దాసరి కృష్ణయ్య, నీలమ్మల కుమారుడు దాసరి శివుడు సరస్వతి పుత్రుడుగా నిత్యం విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత చదువులు చదువుకొని కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడు గా విధులు నిర్వహిస్తూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర సంస్కృతి పురావస్తు శాఖ పీఠం శ్రీశైలం ప్రాంగణం నందు మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఎం ఫిల్ పరిశోధన విద్యార్థిగా "శ్రీరంగాపురం చరిత్ర సంస్కృతి - ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఒక పరిశీలన"అంశంపై సమగ్ర సిద్ధాంత వ్యాసాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించడం ద్వారా ఏం ఫిల్ డిగ్రీ పట్టా ను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తంగడి కిషన్ రావు చేతులు మీదుగా పరిశోధన పర్యవేక్షకులు ప్రొఫెసర్ భూక్య బాబురావు గారి సమక్షంలో శనివారం అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దాసరి శివుడు మాట్లాడుతూ " శ్రీరంగాపురం చరిత్ర సంస్కృతి మహబూబ్నగర్ జిల్లా,ఒక పరిశీలన" అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసానికి మాస్టర్ డిగ్రీ పట్టాను లభించినట్లు తెలిపారు. అందువలన ఎం ఫిల్ పట్టాను అందించిన వైస్ ఛాన్సలర్ తంగిడి కిషన్ రావు, రిజిస్టర్ బట్టు రమేష్, చరిత్ర సంస్కృతి పురావస్తు శాఖ పీఠాధిపతి ముసుగు శ్రీనివాస్ రావు, అధ్యాపకులు శోభన్ బాబు, శాస్త్రి,మురళీధర్, రమేష్,యూనివర్సిటీ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామరాజు అధ్యాపకుల బృందం అవార్డు గ్రహీతను అభినందించారు.

మార్చి 3న పల్స్ పోలియో



నవ తెలంగాణ-కందనూలు

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై వర్క్ శాప్ నిర్వహించారు. మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సూపర్వైజర్లకు పల్స్ పోలియో కార్యక్రమంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పల్స్ పోలియో కేంద్రాల్లో అప్పుడే పుట్టిన పాప నుంచి ఐదు సంవత్సరాలున్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని, హార్డ్ రీచ్ ఏరియాల ఇటుక బట్టీలు, వలసకూలీలు, సంచారజీవనం చేసే పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. మార్చి 3న పోలియో చుక్కలు మిగిలిపోయిన చిన్నారులకు 4, 5 తేదీల్లో సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఎస్ఎంవో అజార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలియో కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యు అధికారి డా.రవి కుమార్ నాయక్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.వెంకట్ దాస్, తారసింగ్, పాల్గొన్నారు.

అణు విపత్తులు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-కందనూలు

ఏదైనా అనుకోకుండా సంభవించే అణు విపత్కర సంఘటనలు జరిగినప్పుడు ప్రజలు ప్రాణ నష్టం జరగకుండా ఏ విధంగా వ్యవహరించాలో అధికారులు, ప్రజలు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్ ఆవరణలో రసాయన, జీవ, రేడియోలాజికల్, అణు విపత్తులు, కాలుష్యం ఆపదలు పేలుడ్లు సంభవించిన అత్యవసర పరిస్థితుల్లో ప్రాణనష్టం సంభవించకుండా వ్యవహరించాల్సిన అంశాలపై అణు విపత్తుల నిర్వహణ రెస్పాన్స్ ఫోర్స్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారుల బృందం సభ్యులు మాక్ డ్రిల్ నిర్వహించారు. దామోదర్ సింగ్, గౌరవ్ యాదవ్ సభ్యులతో కూడిన టెన్త్ బెటాలియన్ బృందంతో అణు కాలుష్య పదార్థాల నిర్వీర్యం చేసే అంశాలు, ప్రాణనష్టం జరిగినప్పుడు ప్రజలు ఎలా స్పందించి, రేడియేషన్ హెచ్చరికలను ఎలా గుర్తించాలో వారు ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు సంభవించినప్పుడు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా, వైద్యం రెవిన్యూ తదితర శాఖల సహాయ సహకారాలు అందించాలన్నారు. విపత్తులు వివిధ రూపాలను తీసుకుంటాయని, కమ్యూనిటీలకు తీవ్ర అంతరాయం కలిగిస్తాయ, వ్యక్తులు, ఆస్తి, వ్యాపారాలు, పర్యావరణానికి గణనీయమైన పరిణామాలకు దారితీస్తాయన్నారు. కరోనా సమయంలో నిర్వహించిన కంటోన్మెంట్ జోన్లు ఏర్పాటు చేసి కరోనా నుండి అందరూ సాంఘికంగా ఉంటూ ఎదుర్కొన్న అంశాలను కలెక్టర్ ప్రస్తావించారు. ప్రపంచంలో జరుగుతున్న న్యూక్లియర్, బయోవార్‌ను ఎదుర్కునేలా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించేందుకే ఈ రోజు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్, దీపక్, కే.సీతారామారావు, ఎస్‌డీఆర్ఎస్ సభ్యులు దామోదర్ సింగ్, గౌరవ్ యాదవ్, సభ్యులు జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



చెంచుల మెరుగైన జీవనోపాదులకు కృషి చేయండి : కలెక్టర్

ప్రధానమంత్రి జన్ మన్ యోజన ద్వారా జిల్లాలోని చెంచు ప్రజల మెరుగైన జీవనోపాధులను కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అటవీ, గిరిజన, పంచాయితీ రాజ్, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్ యోజన పథకంలో భాగంగా చెంచులు నివసించే ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం, సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, అవసరమైన చెంచు గుడాలకు అంగన్వాడీ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇల్లు లేని చెంచులను గుర్తించి ఇళ్ల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. చెంచు గూడెంలలోని చెంచులకు ఆధార్ కార్డు లేనివారిని గుర్తించి వారికి తక్షణమే ఆధార్ కార్డు జారీ చేయాలని ఆదేశించారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఇప్పించాలని, పీఎం కిసాన్, జన్ ధన్ ఖాతాలను తెరిపించాలని, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు వారికి వర్తించేలా చేయాలన్నారు. చెంచు ప్రజల మెరుగైన సదుపాయాల కల్పనకు కావలసిన ప్రణాళికలను ఈనెల 15 లోగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, డీఆర్డీఓ పీడీ నర్సింగరావు, డీపీఓ కృష్ణ, ఐటీడీఏ ప్రాజెక్టు మేనేజర్ జాఫర్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

16న భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఈనెల 16న నిర్వహించే భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కొల్లాపూర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక, రైతు, ప్రజా సమస్యల పరిష్కారంకై ఫిబ్రవరి 16న జరుగుతున్న సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన పదేండ్ల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదలపై భారం మోపారన్నారు. కనీస వేతనాలు ఇవ్వకుండా 12గంటల పని దినాలను పెంచి కార్మికుల నడ్డి విరుస్తున్నారన్నారు. కనీస వేతనం రూ.26వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మూడోసారి అధికారంలోకి రావాలని అయోధ్యలో రామ మందిరాన్ని ముందుకు తీసుకొచ్చి ఊరు ఊరునా జైశ్రీరామ్ అనే నినాదంతో ప్రజలందరూ కూడా కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం మరిచిపోయి జైశ్రీరామ్ నినాదం ఎత్తుకున్నారన్నారు.



పుణ్య దంపతులు చేయాల్సిన బాల రాముడి ప్రాణ ప్రతిష్టను నరేంద్ర మోడీ ఒంటరిగా చేయడం వలన ఈ దేశంలో ఉన్న ప్రజలందరికీ అరిష్టం జరుగుతదని పండితులు, వేద గురువులు చెప్పినా కూడా అవన్నీ పెడచెవిన పెట్టి బాల రాముడి ప్రాణప్రతిష్ట చేశాడన్నారు. ఇది ఎన్నికల కోసం తప్ప ప్రజల మీద ఉన్న ప్రేమ కోసం కాదన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెతో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు. మనం రాసుకున్న రాజ్యాంగ లౌకిక రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్నాడన్నారు. 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, ఆవాజ్ సంగం జిల్లా నాయకులు సలీం, కేవీపీఎస్ మండల కార్యదర్శి రాజు, పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు స్వల్పంగా పెంచడం ఆశావహం

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ

కందనూలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గురువారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు గతం కంటే పెరగడాన్ని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ పక్షాన ఆహ్వానిస్తున్నామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2,75,891 కోట్ల బడ్జెట్‌లో 21,389 కోట్లు విద్యారంగానికి కేటాయించారు. ఇది 7.75శాతం గత సంవత్సరం 6.7శాతం మాత్రమే కేటాయించారు. పాఠశాల విద్యకు 17931.42కోట్లు (గత ఏడాది 16,092కోట్లు) ఉన్నత విద్యకు 2,959.10కోట్లు(3,001కోట్లు) సాంకేతిక విద్య కు 487.64కోట్లు కేటాయించారు. మొత్తంగా విద్యారంగానికి కేటాయింపులు పెరిగినప్పటికీ కాంగ్రెస్ మానిఫెస్టోలో పేర్కొన్నట్లుగా 15శాతం కేటాయించలేక పోయారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించటం హర్షణీయం. మెగా డీయస్సీ నిర్వహించి, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తామని నిర్ణయించటం ముదావహం. ప్రతి మండలంలో అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.500కోట్లు ప్రతిపాదించారు. అయితే ఈ పాఠశాలలు మండలానికి ఒకటి కాకుండా జనాభా ప్రాతిపదికన అవసరమైనచోట అదనంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలనే పబ్లిక్ స్కూల్స్‌గా మార్చి అభివృద్ధి చేయాలన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.చిన్నయ్య, ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, కోశాధికారి జె.బాల్‌రాజు, జిల్లా కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధుల వీడ్కోలు

వంగూరు : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ ఐదేండ్లలో జరిగిన అభివృద్ధి పనుల గురించి హర్షం వ్యక్తం చేశారు. రాబోయే పాలకవర్గాలు వీరిని ఆదర్శంగా తీసుకుని మరింత అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కేవీఎన్.రెడ్డి, సర్పంచ్ భారతమ్మ, ఉప సర్పంచ్ వేమారెడ్డి, ఎంపీడీవో విజయభాస్కర్, ఏవో తనుజరాత్, సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ మహేందర్, బొజ్జ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు మురళీధర్ రెడ్డి, లింగమయ్య, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



పెంట్లవెల్లి : మండలంలో ఎస్ఐ రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15 లోపు వాహనదారులు పెండింగ్ చలాన్లు చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 15లోపు వాహన చలాన్లు చెల్లించని వారిపై కఠినమైన చర్యలను తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ఈ ఆస్తికి వారసులు ఎవరు....?

- కోట్లు విలువ చేసే స్థలం.. గుడి పేరుతో కబ్జాకు యత్నం..!
- పట్టించుకోని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణం రోజు రోజుకు విస్తరిస్తుంది.. నివాస గృహాలు పెరుగుతున్నాయి. ఖాళీ స్థలాలకు తీవ్రమైన డిమాండ్ ఉంది. పట్టణ శివారులో అయితే గజం స్థలం విలువ రూ.6వేల నుంచి రూ.10వేలు వరకు ఉంది. పట్టణంలో నివాస ఇండ్ల మధ్యలో అయితే గజం స్థలం విలువ రూ.10వేల వరకు ఉంటుంది. అలాంటిది పట్టణంలోని పాత బజార్ గాంధీ విగ్రహం ఎదురుగా దాదాపు 160గజాలపై స్థలం గుడి పేరుతో కబ్జా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పట్టణంలో చర్చ జరుగుతుంది. అసలు ఈ స్థలం ఎవరిది.. రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు బహిర్గతం చేయవలసిన అవసరం ఉంది. ఇదే స్థలంలో మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహిస్తే మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుంది. కానీ అధికారులు ఈ దిశగా ఆలోచన చేయడం లేదని తెలుస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు రాజకీయ నాయకుల అండదండలతో కోట్లు విలువ చేసే స్థలాన్ని దేవాలయానికి దారదత్తం చేయడానికి కుట్రలు చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు చేస్తున్నారు. ఈ స్థలం ప్రభుత్వానిదంటూ కొందరు పెద్ద మనుషులు చెబుతున్నారు. పాత భవనం ఉన్నప్పుడు ఇందులో బాలవికాస కేంద్రం, అంగన్వాడీ కేంద్రం, కొద్ది రోజులు రేషన్ డీలర్ షాప్ కూడా నిర్వహించినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆస్తిని మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకుంటే బాగుంటుందని పరువులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజును నవతెలంగాణ వివరణ కోరగా.. ఆ స్థలం గుడికి సంబంధించిందని కొందరు చెబుతున్నారనీ, రికార్డుల వివరాలు అందుబాటులో లేవు తెలుసుకొని చెప్తాను అని తెలిపారు.



ప్రమాద భీమా కోసం మత్స్యకారులు వివరాల నమోదు చేసుకోండి

- జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప

కందనూలు : ప్రమాద భీమా పథకం కొరకు మత్స్యకారులు వారి వివరాలు నమోదు చేసు కోవాలని శనివారం జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప తెలిపారు. జిల్లాలో ఉండే మత్స్య సహకార సంఘం సభ్యులు, దిండి, శ్రీశైలం బ్యాక్ వాటర్ నందు చేపల వేట చేసే లైసెన్సుదా రులు, చేపల వృత్తిలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్ గ్రేషియ చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఇందుకు గుర్తింపు పొందిన సభ్యులందరు తమ వివరాలతో పాటు వారి నామిని వివరాలను, బ్యాంక్ ఖాతా వివరాలను జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలోని t-matsya ఆన్‌లైన్ పోర్టల్‌లో విధిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇలా నమోదు చేసు కున్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, లేనిచో ప్రమాదశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఎక్స్‌గ్రేషియ చెల్లించరని తెలిపారు. 2024-25సంవత్సరానికి సంబం ధించిన పూర్తి వివరాలతో కూడిన జాబితాను ఏప్రిల్‌లో ఇన్సూరెన్స్ కార్యాలయాని కి పంపాల్సి ఉంటుందన్నారు. కావున మార్చి 15లోపు జిల్లా మత్స్య శాఖ కార్యాల యంలో గుర్తింపు పొందిన సంఘం సభ్యుల వివరాలను సరిచూసుకోవాలని, అలాగే నమోదు కానీ మత్స్యకారుల పూర్తి వివరాలను మాత్రం వెంటనే జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో నమోదు నిమిత్తం సమర్పించాల్సిందిగా కోరారు. మిగితా వివరాలకు మత్స్య శాఖ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష పై అవగాహన

ఉప్పునుంతల : గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం మాదిరి పరీ క్ష నిర్వహణపై విద్యార్థులకు అవగాహన దిశగా అడుగులు వేస్తూ శనివారం పరీక్ష నిర్వహించారు. ఆదివారం తెలంగా ణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష-2024 (వీ టీజీసీఈటీ-2024) నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షకు సన్నద్ధం కావడం కోసం బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, విద్యార్థులకు పరీక్ష గురించి ప్రొజెక్టర్‌పైన వివరించారు. పరీక్ష రాసే విద్యార్థులు హాల్ టికెట్, బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను, పరీక్ష ప్యాడ్ తీసుకుని ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఓఎంఆర్ షీట్‌లో ప్రతి ప్రశ్నకు ఎదురుగా ఉన్న నాలుగు ఆప్షన్‌లలో సరైన సమాధానం ఉన్న వృత్తాన్ని పెన్నుతో నల్లగా దిద్దాలన్నారు. అనంతరం విద్యార్థులకు అభ్యాసం కోసం మాదిరి పరీక్షను నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మావతి పాల్గొన్నారు.

'వికలాంగులకు పైసా కూడా కేటాయించలె'

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ వికలాంగుల సంక్షేమానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదని, బడ్జెట్‌లో వికలాంగులకు నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేసిందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటి శనివారం ఆరోపించింది. ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోట్ల గౌతమ్, పులిజాల బాలీ శ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి 2,75,891కోట్ల బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం 2,01,178కోట్లుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం బడ్జెట్‌లో 5శాతం నిధులు కేటాయించాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 5శాతం ప్రకారం 13,794.55 కోట్లు కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెపుతున్న ఆసరా పెన్షన్స్‌కు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ నుండే రూ.6వేలకు పెంచిన ఆసరా పెన్షన్స్ పంపిణీ చేస్తామని చెప్పి బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో 40లక్షల మంది వికలాంగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే దానికి బడ్జెట్ ప్రసంగమే సాక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటి డిమాండ్ చేసింది.



ఘనంగా 19వ వార్షికోత్సవ ఉత్సవాలు

నవ తెలంగాణ - ఇటిక్యాల

మండల కేంద్రంలోని సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్లో 19వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఐపీఎస్ అధికారి రితిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి ఎదుగుదలకు నాలుగు ముఖ్యమైన విషయాలపై చాలా మక్కువ అవగాహన కలిగి ఉండడాన్ని నెరవేర్చుకోవడం చాలా ప్రాముఖ్యమన్నారు. ఇందులో ముఖ్యంగా నిజజీవితంలో మన తల్లిదండ్రుల విలువను పెంచుతూ మనం కూడా మన పరిపూర్ణమైన విద్యను అభ్యసించడం చాలా మంచిదని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని సలహాలు సూచనలు ఇచ్చారు. స్త్రీ అంటే ఒకరి పైన ఆధారపడడం కాకుండా స్వతహాగా తన కాళ్ళ పైన తానే ఎదిగే స్థాయికి ఎదిగినప్పుడే మన అందరికీ గౌరవం కూడా దక్కుతుందన్నారు. ఈరోజు నేను మీ పాఠశాలకు ముఖ్య అతిథిగా వచ్చానంటే ఆ గౌరవం విద్య వలనే దక్కిందని జీవితంలో నేను ఐపీఎస్‌ని అవుతానని ఆలోచన కూడా లేదని కానీ ఇలా అవ్వడానికి ప్రతిరోజు నేను పుస్తకాలు చదవడం అలవర్చుకోవడం వలనే ఐపీఎస్ అధికారిని అయ్యానని గర్వపడుతున్నానని తెలిపారు. అలాగే విద్యార్థుల ముఖాముఖి ప్రశ్న రూపంలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అనంతరం పదవ తరగతిలో మెరిట్ సాధించిన పూర్వపు విద్యార్థులకు విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఇటిక్యాల మండల ఎంపీడీవో రాఘవ, ఇటిక్యాల మండల విద్యాధికారి రాజు, ఇటిక్యాల మండల సీఐ రాజు, గద్వాల ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండల వెంకట్ రాములు, పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, నందిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-ధరూర్

ధరూర్‌లో కళాశాల వార్షికోత్సవం, చివరి సంవత్సర విద్యార్థు లకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జి.కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు హృదయ రాజు జిల్లా ఇంట ర్ అధికారి బండ్ల నాగేశ్వర్‌రెడ్డి, ఏం.రమేష్, లింగం, మల్దకల్ కళాశాల ప్రిన్సిపాల్ హాజరయ్యారు. బండ్ల నాగేశ్వర్‌రెడ్డి విద్యార్థులకు ప్రతి సంవత్సరం కళాశాల టాపర్స్ బంగారు పథకాలు అందజేస్తానని, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం హృదయ రాజు మాట్లాడుతూ కళాశాల ధరూర్ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని, రాష్ట్రంలోనే రిజల్ట్స్‌లో మొదటి స్థానంలో ఉన్నారన్నారు. ఇక్కడ అధ్యాపకులు, ప్రిన్సిపాల్ ఎంతో కష్టపడతారని తెలిపారు. ఆ తర్వాత ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బీఆర్ఎస్ కార్యకర్తను ఎంపీపీ పరమర్శ



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని బొయిలగూడెం గ్రామంలోని శనివారం నాడు అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తను విషయంలో తెలుసుకున్న కాసింమ్‌ను వారి స్వగృహానికి ఎంపీపీ విజయ్‌కుమార్ వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యానికి విషయం పట్ల అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట మాజీ సర్పంచ్ రాణి వీరేష్ సింగల్ విండో మాజీ చైర్మన్ అంగడి బసవరాజు జెడ్పి కో-ఆప్షన్ నెంబర్ హిమాబు సబ్ పాల్గొన్నారు


రక్త నమూనాల సేకరణ : పశువుల వైద్యాధికారి శిరీష



నవతెలంగాణ-ఉండవల్లి

పశువులకు వచ్చే రోగాలను అరికట్టేందుకు ముందు జాగ్రత్తగా రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేపడుతున్నట్లు ఉండవెల్లి పశువుల వైద్యాధికారి శిరీష శనివారం ఒక ప్రకటన తెలిపారు. మండలం లోని వెన్నపాడు, అలంపూర్ పట్టణంలో సుమారు 50 పశువుల రక్తనామ నాలను సేకరించి ఉమ్మడి జిల్లా కేంద్రంలోని పశువ్యాధి నిర్ధారక కేంద్రానికి తరలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణశ్రీ గారు పాల్గొన్నట్లు వారు తెలిపారు. గాలికుంట వాదుల నివారణ కోసం ప్రభుత్వానికి చర్యలు తీసుకుంటుందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ మురళి కృష్ణ, శాంతి, నరేష్, వైఎస్ ప్రవీణ్, భాషా, గోపాలమిత్ర ప్రసాద్ పాల్గొన్నారు.

కర్మయ దేవాలయానికి విరాళం



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామంలో నూతన కర్రెమ్మ దేవాలయం శిథిలా వ్యవస్థలో ఉన్న సందర్భంగా నూతనంగా నిర్మించుటకు భూమి పూజ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హైకోర్టు న్యాయవాది శ్రీదర్శన్‌రెడ్డి పెంచికలపాడు గ్రామానికి చెందిన గాడ్ల నాగరాజు గ్రామస్తులకు గుడి నిర్మాణ కొరకు 50వేల రూపాయలు గ్రామస్తులకు అందజేశారు. వారితో పాటు గ్రామస్తులు గాండ్ల నాగరాజు, సిద్దప్ప, మహానంది రెడ్డి, హోటల్ నర్సింలు, వడ్ల వీరేష్, నాగేందర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, మబ్బురాల శివప్ప, మహమ్మద్, రాఘవేంద్ర, జంగం హనుమంతు, మల్దకల్, నరసింహులు, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

100శాతం ఉత్తీర్ణత సాధించాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో పదో తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాధికారులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ బి.ఎం.సంతోష్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ సమావేశం హాలు నందు పదో తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ, పర్యవేక్షణ, తదితర అంశాలపై డీఈఓలు, ఎంఈఓలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నెలరోజులకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తక్కువ ఉత్తీర్ణత ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, స్పెషల్ అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరై 100శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు గైర్హాజర వుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఏమాత్రం హాజరు శాతం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలం, స్కూల్ వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని స్లిప్ టెస్టులు పెట్టారు, స్లిప్ టెస్టులు మొదలు పెట్టారా లేదా అని. హాజరు శాతం 50శాతం కన్నా తక్కువగా ఉన్న విద్యార్థులు ఎంతమంది ఉన్నారూ వివరాలు ఇవ్వాలన్నారు. ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వివరాలు తెలుసుకొని వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రిజల్టు తక్కువ ఉన్న స్కూల్స్‌పై ప్రత్యేక శ్రద పెట్టాలని, విద్యార్థులకు అర్థమైయ్యే విధంగా విద్యా నందించాలని సూచించారు. ముఖ్యంగా గట్టు, కెటి.దొడ్డి మండలాలపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని, ఉపాధ్యాయుల హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండాలని, టీచర్లు ఉంటేనే విద్యార్థులు ఉత్తీర్ణత లక్ష్యం వైపు ఉంటుందన్నారు. ఈ సంవత్సరం వందకు వందశాతం ఫలితాలు జిల్లాకు రావాలని విద్యా శాఖ అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, డీఈఓ ఇంచార్జ్ ఇందిర, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా స్పెషల్ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈడీ ఎస్సీ కార్పోరేషన్ రమేష్‌బాబు, డీపీఓ శ్యాం సుందర్, నాగేంద్రం, ముసాయిదా బేగం, ఎస్తేర్ రాణి, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎంపీపీ

- వ్యక్తి సర్వతో ముఖాభివృద్ధికి విద్యయే ప్రధానం
- బోయలగూడెం విద్యార్థులతో ఎంపీపీ ముఖాముఖి
- బాలల హక్కులు,బాల్య వివాహాలపై అవగాహన
- 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణతయే లక్ష్యం



నవతెలంగాణ-గట్టు

మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ విజయకుమార్ అన్నారు పరిధిలోని బోయలగూడెం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు వారి అభిప్రాయాలను తెలిపారు. పాఠశాలలో ముఖ్యంగా ఉపాధ్యాయుల కొరత, బాత్రూములు, స్కూల్ కాంపౌండ్ వాల్, గదుల కొరత ఉన్నాయని, మంచినీటి సౌకర్యం లేదని విద్యార్థులు తెలిపారు. అంతే కాకుండా పాఠశాల ఆవరణంలోని గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళలో పాఠశాల ఆవరణలోని మందు సీసాలు, బీరు సీసాలు, సిగరెట్లు, గుట్కా తదితర మందు తాగి ఇక్కడే సీసాలు పగలగొట్టి వెళ్తున్నారని ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు చదువుకునే పాఠశాలలో ఇలా చేయడం అనేది చాలా దారుణమైన విద్యార్థులు వాపోయారు. పాఠశాలను అభివృద్ధి చేయాలి. కానీ ఇలా పాఠశాలను అతి దారుణంగా చేస్తున్నారన్నారు. ఇలా ఉంటే రోజురోజుకీ పాఠశాల చాలా దరిద్రంగా అయిపోతుందన్నారు. పాఠశాలకు యొక్క మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని వారి అభిప్రాయాలు తెలిపారు. అంతే కాకుండా వారు రాబోయే రోజుల్లో ఒక టీచర్, ఒక ఇంజనీరింగ్, ఒక డాక్టరు, ఒక ఐఏఎస్, ఐపీఎస్ ఇలా వారి వారి అభిప్రాయాలను తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేయాలని ఎంపీపీ ని కోరారు.

ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ...

ఉపాధ్యాయులు, విద్యార్థుల కోరిక మేరకు పాఠశాల అభివృద్ధి కొరకు సహకరిస్తానన్నారు. విద్యార్థి భవిష్యత్‌కు పదో తరగతి ఫలితం చాలా ముఖ్యమైనదన్నారు. ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధనకు అహర్నిశలు శ్రమించాన్నారు. చదువు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు. మన జీవన మనుగడకు చదివే మూలమన్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని మండలానికి, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు, పాఠశాలల విద్యాభివృద్ధికి కావలసిన అంశాలు అన్ని ప్రతి పాఠశాల నుంచి ఒక డాక్యుమెంటరీ రూపంలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులకు మూఢనమ్మకాలు బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండి మన హక్కులు మనమే సాధించుకోవాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్‌ను అందించారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణతలో 10/10 జీపీఏ పాయింట్లు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5016 బహుమానంగా ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మేకల సుమతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఇమాం సాబ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ అంగడి బస్వరాజు, మాజీ సర్పంచ్ రాణి వీరేశ్ గౌడ్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి గోపాల్ నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ యువత చిన్న రామన్న, బడేసాబ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-అయిజ

విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు హరీష్ శనివారం అన్నారు. నూతన రాష్ట్ర ప్రభు త్వం బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగం బలోపేతం కొరకు ఆశించినంతగా నిధులు కేటాయించకుండా కేవలం (21389 కోట్లు) 7.75శాతం నిధులు కేటాయించి నిరాశ పరిచిందన్నారు. విద్యారంగ బలోపేతం కోసం కృషి చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దొఖానే తప్పులను సవరించి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు ఉన్నది. విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి నుండి వైదొలగారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేటాయించిన రూ.500కోట్లు కనీస సౌకర్యాలకు కూడా సరిపోవన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నా, బడ్జెట్‌లో వాటి ప్రస్తావన చేయలేదు. ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు గత ప్రభుత్వం నోటిమాటకే సరిపెట్టగా, తాజా ఈ బడ్జెట్‌లో కూడా వారి లాగా మాటలకె సరిపెట్టలా సంకేతాలు పంపిస్తున్నారు. ఈ బడ్జెట్‌లో విద్యారంగా బలోపేతం కోసం విద్యార్థులు మేధా వులు ప్రజాస్వామిక వాదులు విద్యారంగా అభివృద్ధి కోసం ఆశించినంత మేరకు కేటాయింపులు జరగలేదని తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి. లేనియెడల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులు నిరసనలకు గురి కావల్సి ఉంటుందన్నారు.

కబడ్డీ అసోసియేషన్ జట్ల ఏంపికలు



నవతెలంగాణ-మరికల్

నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేది సోమవారం మరికల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నారాయణపేట జిల్లా సబ్ జూనియర్స్ బాల బాలికల జట్లను ఉదయం 9.30గంటలకు ఏంపిక చేయను న్నట్లు నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డోకూరి తిరుపతి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీ.శాంతి కుమార్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి వస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏంపిక చేయబడిన జట్లు ఫిబ్రవరి16 నుండి 19 వరకు సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెంలో జరిగే 16వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు 20.03.2008 తరువాత జన్మించి ఉండాలని, 55కిలోల బరువు కలిగి ఉండాలన్నారు. బోనాఫైడ్, పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు. మిగతా వివరాల కోసం 9908933358, 9985523534 నెంబర్లను సంప్రదించగలరు.

నోడల్ అధికారికి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు



నవతెలంగాణ-మరికల్

మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శనివారం మండల నోడల్ అధికారి శ్రీరామలింగం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. శాలువా పూల మాలతో సత్కరించారు. మనోరంజని, సదానరావులు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఆయన మన మండలానికి చేసిన సేవలని కొనియా డారు. మండల నోడల్ అధికారిగా పని చేసి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను సందర్శించి ఉపాధ్యాయులకు బోధన విషయంలో సలహాలు, సూచనలూ చేస్తూ జిల్లా లో మొదటి స్థానంలో ఉంచిన వ్యక్తి అన్ని కొన్ని ఆడారు. అదేవిదంగా ఒక ఉపాధ్యాయుడు ఎలా ఉండాలో రామలింగం వ్యక్తిత్వమే ఆదర్శనీయమన్నారు. ఇలాంటి మృదుస్వభావి ఓర్పు కలిగిన వ్యక్తి ఏ పాఠశాలకు వెళ్లిన అక్కడ చదువుతున్న విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఎంఎన్ఓ మనోరంజని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ దత్తాత్రి, కన్మనూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లక్ష్మీ, కాంప్లెక్స్ సెక్రటరీలు సురేష్, సీఆర్‌పీ శివకుమార్, అరుణ, ఎంఐఎస్ ప్రవీణ్, మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి : డీఎస్పీ



ఉండవల్లి : రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల నుంచి గట్టెక్కించాలని జోగులమ్మ గద్వాల జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం 44వ జాతీయ రహదారి మీదుగా టోల్ ప్లాజా దగ్గర రోడ్డు భద్రత వారం వస్తాలో భాగంగా వీధి నాటక ప్రదర్శన కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డీఎస్పీ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రహనుదారులు వాహనాలు నడిపేటప్పుడు అతివేగంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని సెల్ఫోన్తో మాట్లాడకూడదని హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పకుండ పెట్టుకోవాలని సూచించారు. మద్య మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదంలో జరుగుతాయని వారు పేర్కొన్నారు. డ్రాయింగ్ వ్యాకరణ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రవిబాబు, స్టీఫెన్ మేనేజర్ ఆదిత్య, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు



నవతెలంగాణ-ఊట్కూర్

నీటి పరుదల శాఖలో అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్‌గా పని చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకటి శ్రీహరి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సానుకులంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవికుమార్ యాదవ్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ పరిశీలన



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని బోయిలగూడెం గ్రామంలో శనివారం అకస్మాత్తుగా మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ విజయకు మార్, వైస్ ఎంపీపీ మేకల సుమతి రామాంజనేయులు ఆకస్మా త్తుగా తనిఖీ చేశారు. అనంతరం వారు వంట ఏజెన్సీతో మాట్లా డుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. ప్రతిరో జు మెనూ ప్రకారంగా భోజనం వడ్డించాలని తెలిపారు. అంతే కాకుండా ఈ పాఠశాలలోని 100శాతం మంది విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. దానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎంతో సంతోషించారు. ఎక్కడలేని విధంగా ఈ పాఠశాలలో 100శాతం విద్యార్థులు తినడమంటే ఎంతో ప్రాముఖ్యతని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాణి వీరేష్, మాజీ సింగల్ విండో చైర్మన్ అంగడి బసవరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్, విద్యార్థి తల్లిదండ్రులు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- తెలంగాణ రైతు సంఘం



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

ఫిబ్రవరి 16వ తేదీన గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని లోకుర్తి, నర్సాపూర్ గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాకముందు రైతాంగానికి అనేక హామీలు ఇచ్చిందన్నారు. రైతులకు లాభసాటి వ్యవసాయం చేస్తామని స్వామినాథన్ సిఫారసుల ప్రకారం పంటలకు మద్దతు ధరలు ఇస్తామని రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చకపోగా రైతులు వాడుతున్న ఫర్టిలైజర్ క్రిమి సంహారక మందులను, విత్తనాల ధరలు పెంచి రైతుకు భారంగా చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల వ్యవసాయ పెట్టుబడులు పెరిగి రైతులు మరింత అప్పుల ఊపులోకి నెట్టుకుపోయారని అన్నారు. మూడు నల్ల చట్టాలు తీసుకు వచ్చిందన్నారు. రైతుల నిరసనకు తలొగ్గి మూడు నల్ల చట్టాలను వెనక్కి వేసుకుంటున్నామని రాతపూర్వకంగా హామీ ఇచ్చి ఇంతవరకు మూడు నల్ల చట్టలను వెనక్కి తీసుకోకపోగా నల్ల వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకోవాలని చేసిన ఆందోళనలో రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేస్తామని అదే రకంగా రైతు ఉద్యమ సందర్భంగా చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకుంటామని రాత పూర్వక హామీనిచ్చి విస్మరించిందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగా మారి ధనికులు మరింత ధనికులుగా మారారని అన్నారు.స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి గిట్టుబాటు మద్దతు ధరలు ఇవ్వాలని కోరుతూ 16న జరుగు గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని రైతులను కోరారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త గ్రామీణ బందును విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.ఈ సందర్భంగా దామరగిద్ద మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం బంధు పోస్టర్లు విడుదల చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కేంద్రం తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని కార్మిక హక్కులను హరించే కార్మిక కోడ్ బిల్లును రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా జరుగు గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, సీఐటీయూ మండల కార్యదర్శి జోషి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు శివానంద్, వసంత భాయి, అంజిలమ్మ, కవిత, రాములమ్మ పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మరికల్ : నిర్మాణం కొరకు. 2945.50 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. అందుకు కృతజ్ఞతకు నారాయణపేట శాసనసభ్యులు పర్ణిక రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు శ్రీహరి, ఆదేశాల మేరకు మరికల్ ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ 70 సంవత్సరాల నుండి అభివృద్ధి నిచుకొని ఉమ్మడి పాలమూరు జిల్లా అన్నారు. కొడంగల్ ఎత్తిపోతలకు అనుమతులు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, నారాయణపేట నియోజకవర్ ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి, ముక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండల పట్టణ అధ్యక్షులు హరీష్, అధ్యక్షులు వీరన్న, మహిళ సీనియర్ నాయకురాలు వినీతమ్మ, జిల్లా ఓబీసీల అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, జె మల్లయ్య, కాటేకొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కే మహేష్, అంజలి రెడ్డి, వార్డ్ మెంబర్ రామకృష్ణారెడ్డి, కే నాగరాజు, గోరా కాజా, చెన్నారెడ్డి, జి మల్లేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుప చెన్నయ్య జి గోవర్ధన్, పెద్ద అంకమ్మ వాళ్ళ మల్లేష్, ట్రైసన్ రఘు, జింగిడి ఆంజనేయులు, జంగిడి రవి, మంగలి రఘు, పల్లె గడ్డ శ్రీరాములు, మండల పరిధి గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - క్రిష్ణా

మండలంలోని ముడుమాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆయా ఉపాధ్యాయులుగా మారి తమ సహచర విద్యార్థులందరికీ పాఠలు బోధించారు, ఇదే సందర్భంలో విద్యార్థులకు కలెక్టర్, ఆర్డీవో తాసిల్దార్ సర్పంచ్ వివిధ పదవుల గురించి విద్యార్థులు స్వయంగా పరిపాలించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజముద్దీన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న చాచానెహ్రూ బాటలో విద్యార్థులు నడవాలని విద్యార్థులకు ప్రేరణ ఇచ్చారు, విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాఠశాల విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకుపోతుందని, విద్యార్థులు భవిష్యత్తులో వివిధ పదవులు అధిరోహించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ పదవులు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఉన్నారు.